www.aksharadarbar.com
బుధవారం 26, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :123 | పేజీలు : 04 | వెల : 05

విజులెన్స్ కమిషనర్‌గా రంగనాథ్ బాధ్యతలు

03

ఘరానా మోసం

- ట్రక్ షీట్ చూపకుండా రైతుల నిలువు దోపిడీ
- పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి..
- ఒక్కో లారీకి 27 క్వింటాళ్ల ధాన్యం కోత
- నిండా ముంచిన సస్పెన్షన్ గురైన మాజీ డైరెక్టర్
- దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులు

04

ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో రైతులు అడుగడుగునా నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా మండలంలోని రైతుల పరిస్థితి దాపురించింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే బాధ్యత గల సహకార సంఘం సస్పెన్షన్ కు గురైన మాజీ డైరెక్టర్ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నా జిల్లా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. గత నాలుగేళ్లుగా తాడిచర్ల పీఏసీఎస్ లో అవినీతికి అంతేలేకుండా పోతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెంటర్ నిర్వాహకుడు, సొసైటీ మాజీ డైరెక్టర్ రమేశ్ రెడ్డి రైతులను నిలువునా దోపిడీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. –అక్షర దర్బార్, మల్హర్

లోక్ సభ స్పీకర్‌గా ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నిక

03

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కీలక పదవి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ పదవి కట్టబెట్టనుందనే అంశం ప్రస్తుతం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. మొత్తానికి జీవన్ రెడ్డిని కీలక పదవిలో నియమించాలనే ఆలోచనకు పార్టీ అధిష్టానం వచ్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూని తన పదవికి రాజీనామా చేయాలని తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించింది. ఈ మేరకు ఢిల్లీకి రావాలని జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నుంచి పిలుపు వచ్చింది. హైకమాండ్ ఆదేశాల మేరకు ఆయన బుధవారం ఢిల్లీ చేరుకున్నారు. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరటం, సంజయ్ కుమార్ చేరికను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.
–అక్షర దర్బార్, హైదరాబాద్

జీవన్ రెడ్డికి కీలక పదవి!

పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నుంచి పిలుపు

- ఢిల్లీ చేరుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ
- హస్తినాకు చేరిన జగిత్యాల పంచాయితీ

02



ఎన్ హెచ్ గా జగిత్యాల - కాటారం

- పెద్దపల్లి మీదుగా జాతీయ రహదారిగా ప్రకటించండి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్నీ జాతీయ రహదారిగా ప్రకటించాలి
- హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి
- జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- పెద్దపల్లి మీదుగా దీన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్నీ జాతీయ రహదారిగా ప్రకటించాలి
- హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి
- జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు

ఎన్ హెచ్ గా జగిత్యాల- కాటారం

అక్షర దర్బార్, ఢిల్లీ: ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్- తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు. చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ- తొర్రూర్- నెల్లికుదురు-మహబూబాబాద్- ఇల్లెందు- కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కిమీలకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు.

రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..

హైదరాబాద్- విజయవాడ (ఎన్‌హెచ్ 65) జాతీయ రహదారిని 2024 ఏప్రిల్‌లోగా ఆరు వరుసలుగా విస్తరించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల (ఎన్‌హెచ్-167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-నంద్యాల రహదారి (ఎన్‌హెచ్ -167కే) హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్‌హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుందని, ఎన్‌హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్-కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యేలోపు హైదరాబాద్-కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం ఏడువేలకుపైగా వాహన రాకపోకలు సాగిస్తాయని, ఈ నేపథ్యంలో అమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

– మంథనికి జాతీయ రహదారి ప్రకటించండి..
మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, మాజీ సభాపతి శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల- పెద్దపల్లి-మంథని- కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ రహదారి పూర్తయితే ఎన్‌హెచ్-565, ఎన్‌హెచ్-353సీ అనుసంధానమవుతాయని, దక్షిణ కాశీగా గుర్తింపుపొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

– కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఇతర అంశాలు...
తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారిగా (ఎన్‌హెచ్-163) ప్రకటించడంతో భూ సేకరణ పూర్తి చేశాం. టెండర్లు పిలవడం పూర్తయిన ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్‌హెచ్ ఏఐ అంగీకరించింది. ఈ దశలో ఎలైన్‌మెంట్ మార్చడం సాధ్యం కాదు. సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి ఈ మార్గం పనులు వెంటనే ప్రారంభించాలి.

– సేతు బంధన్ స్కీం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి.

– జగిత్యాల-కాటారం (130 కి.మీ.), దిండి-నల్గొండ (100 కి.మీ.), భువనగిరి-చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్-సంగారెడ్డి (182 కి.మీ), మరికల్-రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి-మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ-బీదర్ (134 కి.మీ.), కరీంనగర్-పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్-రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి-దుద్దెడ (75 కి.మీ.), సారపాక-ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ-రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట-కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల-కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్-సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్-రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలి.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కీలక పదవీ!

- పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నుంచి పిలుపు
- ఢిల్లీ చేరుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- ఆయనకు కీలక పదవి కట్టబెట్టే అవకాశం
- ఆ పదవి ఏదై ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ
- హస్తినకు చేరిన జగిత్యాల పంచాయతీ

అక్షర దర్బార్, హైదరాబాద్:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కీలక పదవి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ పదవి కట్టబెట్టనుంది అనే అంశం ప్రస్తుతం రాజకీయంగా ఆసక్తి రేపుతుంది. మొత్తానికి జీవన్ రెడ్డిని కీలక పదవిలో నియమించాలనే ఆలోచనకు పార్టీ అధిష్టానం వచ్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అలకబూని తన పదవికి రాజీనామా చేయాలని తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. ఈ మేరకు ఢిల్లీకి రావాలని జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నుంచి పిలుపు వచ్చింది. హైకమాండ్ ఆదేశాల మేరకు ఆయన బుధవారం ఢిల్లీ చేరుకున్నారు. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్లో చేరటం, సంజయ్ కుమార్ చేరికను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. గత మూడు రోజులుగా జీవన్ రెడ్డి అలకబూనడంతో బుజ్జగించే కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్షణ్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, ప్రేమసాగర్ రావు తదితరులు బుజ్జగించారు. అయినా ఆయన మెట్టు దిగలేదు. తన ప్రమేయం లేకుండా పార్టీ మార్పు జరిగిందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. పార్టీని వీడేది లేదని స్పష్టం చేస్తున్నప్పటికీ బుధవారం తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నట్లు వెల్లడించారు.

- దేశ రాజధానికి చేరిన జగిత్యాల లొల్లి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్రమత్తం కావడంతో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ రంగంలోకి దిగారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఇవాళ ఉదయం ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్కుమార్ దిల్లీ వెళ్లారు. ఆ వెంటనే భట్టి , శ్రీధర్ బాబులతో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డిని ఢిల్లీకి రావాల్సిందిగా ఆహ్వానించారు. దీంతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జీవన్ రెడ్డిని వెంటబెట్టుకుని ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. హస్తినలోనే సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్సీ , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు ఉన్నారు. ఢిల్లీ చేరుకున్న తర్వాత సీఎం సహా దీపాదాస్ మున్షిలతో సమావేశమయ్యాక కాంగ్రెస్ పెద్దలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ లో ఉన్న సీనియర్ నేత అలకబూనడం వల్ల పార్టీ శ్రేణుల్లో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా నిలువరించేందుకు పార్టీ అధిష్ఠానం నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా ఇప్పటికే మనస్తాపానికి గురైన జీవన్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని, కాంగ్రెస్ పార్టీలో మాత్రం కొనసాగుతానని వెల్లడించారు. జీవన్ రెడ్డితో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఆ తర్వాత మీడియాతో అన్న మాటలను విశ్లేషిస్తే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పార్టీలో చాలా గుర్తింపు ఇస్తుంది అనేది స్పష్టం అవుతుంది. హస్తినాకు పిలిచిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డితో మాట్లాడిన తర్వాత ఆయనను ఏ పదవిలో నియమించాలనే విషయమై ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కుతుందా? టీపీసీసీ పగ్గాలు అందుతాయా? నామినేటెడ్ పోస్టుల్లో అత్యంత కీలకమైంది ఏదైనా లభిస్తుందా? కొత్తగా ఏర్పడే కార్పొరేషన్లలో ఒకదాని బాధ్యతలను జీవన్ రెడ్డికి పార్టీ అధిష్టానం అప్పగించేందుకు నిర్ణయం తీసుకుంటుందా? మొత్తానికి ఏదో ఒక కీలక పదవి ఆయనకు కట్టబెట్టవచ్చు అనేది కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ కందగట్ల కళావతి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలి

-ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి

అక్షర దర్బార్ సంగెం : మొండ్రాయి, నార్లవాయి, నల్లబెల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎంపీపీ కందగట్ల కళావతి అన్ను. బువారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి రూ.95లక్షల నిధులు మంజూరు చేయించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లబెలి సుమలత నరేష్ , పీఆర్ ఏఈ రమేష్, మొండ్రాయి హెచ్ఎం విజయ, నల్లబెల్లి హెచ్ఎం నరసింహ స్వామి, మడత కేశవులు, కోదూరి రజిత రమేష్ సుధాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, ఉపాధ్యాయులు, నాయకులు సుధాకర్, సంపత్, శ్రవణ్ పోల్గొన్నారు.

మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహిళశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కళావతి అన్నారు. సంగెం మండల కేంద్రంలోని మహిళా మండల కార్యాలయంలో మహిళా స్త్రీ శక్తి పథకంపై అవగాహన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించేలా నైపుణ్యాలను మెరుగుపరుస్తూ వ్యాపార మెళకువలు నేర్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు. స్వయం సహాయక బృందం మహిళకు ఎలాంటి ప్రీమియం లేకుండా రెండు లక్షల వరకు, ప్రమాద బీమా కింద 10 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పిస్తుందని అన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధంగా అదనపు ఆదాయం కోసం పాల దిగుబడిని పెంచుటకు డెయిరీ ఫామ్ ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, యూబీఐ మేనేజర్ అనిల్ ఏపీఎం కిషన్, మండల సమాఖ్య కార్యదర్శి రాజమని,కోశాధికారి రేణుక సీసీ లు రాజయ్య కుమార స్వామి,ఎలియా,కృష్ణమూర్తి,స్వరూప ఎం ఎస్ ఏ సుజాత కృష్ణ, వి ఎ ఓ కృష్ణవేణి, విజయ, మంజుల, పాల్గొన్నారు

పంట క్షేత్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి ఉషాదయాల్

పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాల్

అక్షర దర్బార్, దుగ్గొండి : ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాళ్ సూచించారు. బుధవారం మండలంలోని అడవిరంగాపురం, గిర్నిబావి గ్రామాల్లో ఆమె పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటల సాగులో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా పెసర, జీలుగ తప్పనిసరిగా వేసుకొని పూత దశలో ఎస్ఎస్ పీ వేసుకొని నేలను కలియ దున్నాలి.
- ప్రస్తుతం వరిలో దీర్ఘకాలిక వరి రకాలకు నారు పోసుకునే సమయం అయిపోయింది. ఇంకా నార్లు పోయని రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో మధ్యకాలిక రకాలైన జగిత్యాల వరి -2,3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మసూరి రకాలను సాగు చేసుకోవాలి.

మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- ప్రీ ఎమర్జెన్స్ గా మొక్కజొన్నల్లో కలుపు నివారణకు అట్రజిన్ 50% పొడి (అట్రాటాఫ్) 5.0 గ్రాములు లీటరు నీటికి (ఒక కిలో ఎకరాకు) మొక్కజొన్న విత్తిన 2 రోజులలోపు భూమిలో తేమ ఉన్నప్పుడు పిచికారి చేయాలి.
- టేంబోట్రియోన్ ద్రావకం (లాడిస్) 115 మీ.లి. + అట్రజిన్ 400 గ్రాములు లేదా హాలో సల్ఫ్యూరాన్ (సెంప్రా) 36 గ్రాములు+ అట్రజిన్ 500 గ్రాములు లేదా టోప్రమిజోన్ (టింజర్) 36 మి.లి. అట్రజిన్ 500 గ్రాములు లేదా మీసో ట్రయోన్ + అట్రజిన్ (కలారీస్ ఎక్స్ ట్రా) 1400 మి.లి.+ ఎకరాకు పిచికారి చేసుకోవాలి.



లోక్ సభ స్పీకర్ గా ఓం బిర్లా

- వరుసగా రెండోసారి ఎన్నిక

అక్షర దర్బార్, ఢిల్లీ: పార్లమెంటు స్పీకర్ పదవికి బుధవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లా గెలుపొందారు. 18వ లోక్ సభ స్పీకర్ గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. మూజువాణీ ఓటుతో ఆయన గెలుపొందినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మర్యాదపూర్వకంగా ఓం బిర్లాను స్పీకర్ చైర్ వరకు తోడ్కొని వెళ్లారు. స్పీకర్ చైర్ లో కూర్చుని వరుసగా రెండోసారి ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజస్థాన్ లోని కోటా లోక్ సభ నియోజకవర్గం నుంచి ఓం బిర్లా ఎంపీగా ఎన్నికయ్యారు. వరుసగా అక్కడి నుంచే మూడోసారి గెలిచి సభలో అడుగుపెట్టారు. 17వ లోక్ సభ స్పీకర్ గా సేవలందించారు. కాగా, డిప్యూటీ స్పీకర్ లేకుండా ఐదేళ్ల పాటు పనిచేసిన స్పీకర్ గా ఓం బిర్లా రికార్డులకెక్కారు. గత ప్రభుత్వంలో ఎన్డీఏ కూటమి డిప్యూటీ స్పీకర్ ను ఎన్నుకోలేదనే విషయం తెలిసిందే. మరోవైపు, స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్ష నేత రాహుల్ సహా సభ్యులంతా ఆయనకు అభినందనలు తెలిపారు.

29న కొండగట్టుకు పవన్ కళ్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా..

అంజన్నకు ప్రత్యేక పూజలు చేయనున్న జనసేనాని

అక్షర దర్బార్, కొండగట్టు: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఈ నెల 29న జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి రానున్నారు. వారాహి దీక్షలో ఉన్న పవన్.. కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టాక తొలిసారి కొండగట్టుకు వస్తున్న పవన్ కళ్యాణ్ కు జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ వారాహి దీక్షలో ఉన్న విషయం తెలిసిందే. 11 రోజుల పాటు కొనసాగనున్న ఈ దీక్షలో భాగంగా పవన్ కేవలం పండ్లు, పాలు మాత్రమే ఆహారంగా స్వీకరిస్తున్నారు.

పోచారం, సంజయ్ పై బీఆర్ఎస్ ఫిర్యాదు

అక్షర దర్బార్, హైదరాబాద్: బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి బుధవారం స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆయన ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వారిపై ఫిర్యాదు చేశారు. వారు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఆ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన సభ సెక్రటరీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఇదివరకు పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై కూడా ఫిర్యాదు చేశారు.

ఆ శాఖ అధికారి పై చర్యలు తీసుకోరా?

ఇసుక దోపిడీపై స్పందించని ప్రభుత్వం

ఆ శాఖ తీరుపై ప్రతిరోజు ఆరోపణలే

మంత్రి ఇలాకాలో అడ్డగోలు అవినీతి

అక్షర దర్బార్, మహాదేవపూర్: మహాదేవపూర్ మండలంలో ఇసుక దోపిడీ వ్యవహారం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రతిరోజు టీఎస్ఎండీసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ శాఖ అధికారి వ్యవహార శైలి పలువురి విస్మయానికి గురి చేస్తోంది. ఇసుక రీచ్ లలో జరుగుతున్న అవినీతి అక్రమాల వెనుక ఆ శాఖ అధికారి వెన్నుదన్నులు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు రాజకీయ నాయకుల ఆరోపణల వార్తలు ఎన్ని వచ్చినా ప్రభుత్వం ఆ అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆ అధికారి కమిషన్ల కు కక్కుర్తి పడి కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. మంత్రి ఇలాకాలో ఏదో ఒక రూపకంగా ఈ శాఖపై అవినీతి ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవటాన్ని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విజిలెన్స్ కమిషనర్ గా రంగనాథ్ బాధ్యతలు

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ ఎన్ ఫోర్స్ మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ నూతన కమిషనర్ గా నియమితులైన ఏవీ రంగనాథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. మల్టీజోన్-1 ఐజీగా పనిచేసిన రంగనాథ్ రెండు రోజుల క్రితం జీహెచ్ఎంసి ఎన్ ఫోర్స్ మెంట్, విజిలెన్స్ కమిషనర్ గా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈయన గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ గానూ పనిచేశారు.

పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో
ఘరానా మోసం..
రైతులను నిండా ముంచిన సస్పెన్షన్ గురైన మాజీ డైరెక్టర్

- ట్రక్ షీట్ చూపకుండా రైతుల నిలువు దోపిడీ
- ఒక్కో లారీకి 27 క్వింటాళ్ల ధాన్యం కోత
- కొయ్యూరు కొనుగోలు కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి
- దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులు
- న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

అక్షర దర్బార్, మల్హర్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో రైతులు అడుగడుగునా నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా మండలంలోని రైతుల పరిస్థితి దాపురించింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే బాధ్యత గల సహకార సంఘం సస్పెన్షన్ కి గురైన మాజీ డైరెక్టర్ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నా జిల్లా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించారు. గత నాలుగేళ్లుగా తాడిచర్ల పీఏసీఎస్ లో అవినీతికి అంతే లేకుండా పోతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడిచెర్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొయ్యూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు ధాన్యం పోసిన రైతులను సెంటర్ నిర్వాహకుడైన సొసైటీ మాజీ డైరెక్టర్ రమేష్ రెడ్డి రైతులను నిలువునా దోపిడీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వెన్నపురెడ్డి మల్లయ్య అనే రైతు కొయ్యూరు కేంద్రంలో విడతల వారీగా మూడు దఫాలుగా ధాన్యం విక్రయించగా మొదటి దఫా 200 బస్తాల్లో బస్తాకు 4 కిలోల చొప్పున కోత విధించినట్లు తెలిపారు. రెండో దఫా 82 బస్తాలకు గాను బస్తాకు 6 కిలోల చొప్పున కోత, మూడో విడత 234 బస్తాలకు గానూ ఒక్కో బస్తాకు ఐదు కిలో చొప్పున కోత విధించినట్లు తెలిపారు. ఒకే దఫా లారీలో ధాన్యాన్ని మిల్లుకు తరలించగా రైతుల ఖాతాలో జమైన సొమ్మును చూసి రైతులు 29 క్వింటాళ్ల ధాన్యం కోతకు గురైనట్లు తెలిపారు. ఒక్క లారీలో 27 క్వింటాళ్ల ధాన్యాన్ని రైతులకు తెలియకుండానే మిల్లర్లతో కుమ్మక్కై కోత విధించినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధాన్యం గ్రేడ్-1 మాచ్చర్ అయ్యాక కాంటా పెట్టిన తమకు తెలియకుండా ఎలా కోత విధించారని తమ ధాన్యానికి సంబంధించిన ట్రక్ షీట్ చూపాలని రైతులు అడగగా బుకాయించి సమాధానం దాటవేసినట్లు తెలిపారు. మరోమారు రైతు కుమారుడు కార్తీక్ డైరెక్టర్ రమేష్ రెడ్డిని నిలదీయగా దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు వారు వాపోయారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర లభిస్తోందని ఆశపడిన అన్నదాతలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే దళారుల కంటే అధ్వాన్నంగా దోచుకోవడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

రైతులకు న్యాయం చేయాలి

- దోపిడీకి డీసీఎంఎస్ మేనేజర్ బాధ్యత వహించాలి
- రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- చైర్మన్ ఇప్ప మొండయ్య

మాట్లాడుతున్న చైర్మన్ మొండయ్య

అక్షర దర్బార్, మల్హర్ : కొయ్యూరు డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి తరుగు పేరుతో ధాన్యం కోతకు గురై మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్లు మల్కా ప్రకాష్ రావు, వొన్న తిరుపతి రావు డిమాండ్ చేశారు. బుధవారం పీఏసీఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన దోపిడీ పీఏసీఎస్ కు సంబంధం లేదని అన్నారు. రమేష్ రెడ్డి అనే వ్యక్తి కొయ్యూరు కేంద్రంగా గత పదేళ్లుగా చలామణి అవుతూ డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను నడుపుతూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నాడని ఆరోపించారు. డీసీఎంఎస్ లో కోతకు గురైన రైతుల విషయంపై కరీంనగర్ డీసీఎంఎస్ మేనేజర్ తో మాట్లాడినట్లు తెలిపారు. రమేష్ రెడ్డి మోసాలకు డీసీఎంఎస్ మేనేజర్ బాధ్యత వహించాలన్నారు.

ధాన్యం దోపిడీపై చర్యలు తీసుకోవాలి

వెన్నపురెడ్డి మల్లయ్య

అక్షర దర్బార్ మల్హర్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయిస్తే నిండా ముంచుతున్నారని కొయ్యూరు గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి మల్లయ్య ఆరోపించారు. బుధవారం విలేకరుల ముందు రైతు తమ గోడు వినిపించారు. కొయ్యూరు గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మరో ముగ్గురు రైతులకు చెందిన ధాన్యంతో పాటు ఒకే లారీలో మిల్లుకు తరలించగా లారీ లోడు ధాన్యంకు గానూ తరుగు పేరిట మిల్లర్లతో కుమ్మక్కై 29 క్వింటాళ్ల ధాన్యం కోత విధించారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు రమేష్ రెడ్డిని ప్రశ్నించగా ట్రక్ షీట్ చూపకుండా దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొయ్యూరు డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని మల్లయ్య కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

నిత్యావసర ధరలను
నియంత్రించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస రావు

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

అక్షర దర్బార్, హనుమకొండ : పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయని, టమాట, పచ్చి మిర్చి కిలో రూ.100కు చేరుకున్నాయని అన్నారు. ఉల్లిగడ్డ కిలో రూ. 50కి చేరుకుందని, గడిచిన నెల రోజుల లోనే ధరలు అమాంతం పెరిగినా పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు కానీ మార్కెట్ లో కూరగాయల ధరలు మండిపోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కఠిన చట్టాలను రూపొందించి బ్లాక్ మార్కెట్ దారులను, దళారులను నియంత్రించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, కామెర వెంకటరమణ, కండె నర్సయ్య, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ రాధిక గుప్తా

యువత భవిష్యత్‌ను
నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్

- మాదక ద్రవ్యాల రవాణా అడ్డుకట్టకు సమిష్టి కృషి అవసరం
- ర్యాలీలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

అక్షర దర్బార్, హనుమకొండ: మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతుందని అదనపు కలెక్టర్ రాధిక గుప్త అన్నారు. బుధవారం రోజున అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయో వద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం అదాలత్ ట్రాఫిక్ కూడలిలో జరిగింది. మత్తు పదార్థాల దుర్వినియోగం పర్యవసానాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన సమావేశంలో నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నట్లు ఇటీవల అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని వీటిపట్ల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు. దేశ సంపదగా భావించే యువత పార్టీల పేర సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటి రాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అ శాశ్వత ఆనందాలకు అలవాటు కన్నతల్లి తండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు.

అడిషనల్ డిసిపి రవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు.

డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి సాంబశివ రావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సుల నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి మధురిమ మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు, వయో వద్దుల శాఖ అధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈవి.శ్రీనివాసరావు, డీటీపీ సురేష్, జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్, ఎసిపిలు కొత్త దేవేందర్‌రెడ్డి, తిరుమల్‌రావు, నందిరాంనాయక్, సీఐలు దుర్గా భవాని, సత్యనారాయణ, డి సురేష్, రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ యాకుబ్‌పాషా, డెమో వి.అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉమశ్రీ, డాక్టర్ ప్రహసిత్, డాక్టర్ అహ్మద్, డిపివో రాజు, జెజెబి సభ్యులు మెరుగు సుభాష్, కార్యక్రమం అనంతరం మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసి, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై దిష్టి బొమ్మ దహనం చేశారు